# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 7
14-2-1986
శుక్రవారం
14 పేజీలు: రూపాయి




రామకృష్ణ హెగ్డే రాజీనామాకు కంటతడి పెడుతున్న కొందరు కర్ణాటక జనతా శాసనసభ్యులు

ఇద్దరి మధ్య ఇంతే తేడా!

## హెగ్డేకు పదవి తృణప్రాయం- మరి మన రామారావుకో?

రాజకీయాలలో పదవిని తృణప్రాయంగా ఎంచగలిగితే వ్యక్తి కీర్తి ఎంతగా ఎవరెస్టు శిఖరోన్నతమవుతుందో, తనకు తనపార్టీకి నైతికంగా ఎంత సింహబలాన్ని చేకూరుస్తుందోననడానికి తాజా తార్కాణం కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే రాజీనామా!

హెగ్డే నీతినిజాయితీలకు ప్రతీక అని, ఒడిదుడుకులులేని పెద్దమనిషి అని పేరుంది; కర్ణాటక ప్రజలలో మంచి పట్టు వుంది, అందువల్లనే అతను ప్రజాహిత జీవనంలో వున్నత ప్రమాణాలమీద గట్టిగా నిలబడగలుగుతున్నాడు; విజయుడు కాగలుగుతున్నాడు. హెగ్డే ముఖ్యమంత్రిత్వానికి రాజీనామా ఇవ్వడం ఇది రెండవసారి.



రామకృష్ణ హెగ్డే

పార్లమెంటు ఎన్నికలలో కర్ణాటకలో అధికారంలోవున్న తన జనతాపార్టీ ఓడిపోయింది; కాంగ్రెస్‌కు అఖండ విజయం చేకూరింది. ఆ ఓటమి తన ప్రభుత్వంమీద అవిశ్వాసంగా భావించి, శాసనసభను రద్దుచేసి, తీర్పుకై ప్రజల ముందు నిలబడ్డాడు; ఇనుమడించిన జబలంతో అజేయుడనిపించుకున్నాడు. ఇప్పుడు హైకోర్టు తన ప్రభుత్వ నిర్ణయాలలో ఒకదాన్ని ఆక్షేపిస్తూ తీర్పు ఇచ్చింది; దానికి నైతిక బాధ్యత తనదే నంటూ హెగ్డే రాజీనామా సమర్పించాడు. వాస్తవంగా హైకోర్టు ఆక్షేపించిన దానికి తనకు సంబంధమేలేదు; పైగా హైకోర్టు తనగురించి పల్లెత్తుమాట అనలేదు; అందులో అవినీతి కుంభకోణా ఉన్నవని కూడా వ్యాఖ్యానించలేదు. ఒక

—కొరవ 8 పేజీలో


## నీలిమ అనెక్సీ (రూఫ్ గార్డెన్)

ఏ. సి. విగ్రహం సమీపం - నెల్లూరు.

గాలి మార్పు
రుచుల మార్పు
కోరుకొనేవారు!
కొత్తతరం వారు!

వారికొరకు నీలిమ
అనెక్సి ప్రారంభం
ఫిబ్రవరి పందొమ్మిది
నాడే సంరంభం!

మటన్, చికెన్ బిర్యాని
భోజనాలు కలవు
మసాలా మాంసాలకు
పసందైన నెలవు!

చికెన్ ఫ్రైడ్ రైసు
మజన్ ఫ్రైడ్ రైసు
చికెన్ మయూరా
నూడిల్ తందూరి....



శుభారంభం
19-2-86

మొగలాయి చికెన్
రాజా చికెన్
బటర్ చికెన్
జింజర్ చికెన్

ఇవేకాక
అనేకానేక
చైనీస్ వంటకాలు
అనెక్సీ అయిటాలు!

రుచుల స్వీట్ డ్రీమ్
మేలి ఐస్ క్రీమ్
ఫ్రూట్ సలాడ్
బాదం ఖీర్!

రక రకాల కూల్‌డ్రింక్స్
అన్నెక్సి లింకన్న
నీలిమా చెబుతున్నది
ప్రతివారికి థాంక్స్

# పంటా, నష్టమూ రెండూ బ్రహ్మాండమే!

ఈ సంవత్సరం మొంగోలుకు పంట పుష్కలంగా; కాని ఏమి ప్రయోజనం. ఎంత పండినా అయినా నేలపాలు అయిపోయింది! పై ఫొటోను చూస్తే గింజ పట్టిన రాలిపోతుంటే రైతుగుండె బిగబట్టి పోతుందనుకోండి! కళ్ళనిండా ధాన్యమే. కుప్పవరకు పోసినదారంతా వట్టే; ఈన గాచి నక్కలపాలైనట్లు మనేది ఇటు వంటిదేగదా!

ఇట్లా రాలిపోవడానికి అనేక కారణా లున్నాయి. అసలు జిల్లాలో విస్తారంగా సాగుచేయబడే 9672 మొంగోలు రకం గింజరాలే స్వభావం కలదికావడం ఈ నష్టానికి మొదటి కారణం. ఈ రకం పంట



ఎంత ఎక్కువగా వుంటుందో, రాలుడూ అంత ఎక్కువగా వుంటుంది. ఈ సంవత్సరం మరీ ఎక్కువగా రాలడానికి కారణం వెన్నుతీసి పక్వానికి వస్తున్న సమయంలో జనవరిలో కుంభవృష్టి కురవడం. అధిక రాలుడుకు మరొక కారణం మెడవిరుపు. వ్యవసాయశాఖాధికార్లు ఈ తెగులును తక్కువగా అంచనావేశారు కాని, అకాల వర్షం వల్ల అది తీవ్రతరమైనట్లుంది. చివరగా ఇంకొక ముఖ్యకారణం- 9672 రకం కర్రపచ్చిమీదనే కోయవలసిన రకం; కాని ఈ సంవత్సరం పంట పొలాలు నీటిమయమై కొంత ఆలస్యమై పోయింది. ఒక్కసారి ఇన్ని కారణాలు ఏకమయ్యేసరికి పంట నష్టం ఎంత

—కొరవ 13వ పేజీలో

## ★ ★ నా మాట ★ ★

### ★ పాతబస్తీలో ప్రచారానికి నెల్లూరు యువకులు

మొన్నొకరోజు కాఫీ త్రాగుదామని ట్రంకురోడ్డు వెంకట్రమణ విలాస్‌కు వెళ్తే, నన్నొక దృశ్యం విపరీతంగా ఆకర్షించింది. గోడవార, మసక చీకట్లోని టేబిల్ చుట్టూ నలుగురు యువకులు దిగాలుగా కూర్చుని వున్నారు; పరీక్షగా చూస్తే వారిలో ఒక యువకుడు ఒకానొక మండలానికి తెలుగు దేశం అభ్యర్థి అని అర్థమైంది. తెలుగు సంతోషం ఉరకలువేస్తూ, వరవళ్ళు త్రొక్కుతూ వుండాల్సిన వీరి ముఖాలలో ఈ తెలుగు దుఃఖం ఎందుకుందో తెలుసుకుందామని దగ్గర కుర్చీలో కూలబడి, ఒకచెవి అటు వదిలిపెట్టా! అస్పష్టంగా వినబడ్డ వారి సంభాషణ ఇదీ-

తె. మం. అ. : బయల్దేరక తప్పదంటారా?

అనుచర బృందం: తప్పదు గురూ. తప్పితే వాట కోపంతో చిందులేస్తారు

తె. మం. అ : పోనీ తిరిగి రాగల మంటావా?

అ. బృ : దేవుడిమీద భారం వేసి కదులుగురూ, నువ్వే ఇంత అధైర్యపడితే

**శైలేంద్ర**

ఇక మీ ఇంట్లోవాళ్ళెంత ఖంగారుపడ్తారో ఆలోచించావా?

తె. మం. అ : అదేగదా సమస్య: మా నాయన ఈ రాజకీయాల్లో చేరినందుకు నన్ను తిట్టనిక్షణంలేదు; మా అమ్మ అయితేదిగులుపడిపోయిందంటేనమ్మండి ఒక్కోసారి ఈ ముష్టి పదవికి రాజీనామా చేసి, మహారాష్ట్రలో మా అన్న కాంట్రాక్టుల దగ్గర కెళ్ళిపోవాలనిపిస్తూంది.

అ. బృ : అంతపని చేయవాకుగురో. మేమన్యాయమైపోతాం. దేవుడు చల్లగా చూసి, నువ్వీగండం తప్పించుకొని తిరిగి వస్తే, రేపటి మండలాల ఎన్నికలకు నీకు టిక్కెట్ ఖాయం. ఆ తర్వాత ఐదేళ్ళు మనది రాజభోగమంటే నమ్ము.

తె. మం. అ : ఆ ఆశతోనేకదా- ఇంత సాహసం చేస్తుండేది.

యుద్ధానికి వెళ్లే సైనికులవలె కనిపిస్తున్న ఈ యువబృందం దిగులేమిటో తెలుసుకోవాలనిపించి, ఉత్కంఠను ఆపు

—కొరవ 12వ పేజీలో

## ఊరు—పేరు

### అనంతసాగరం

అనంతసాగరం పూర్వపు ఆత్మకూరు తాలూకాలో ఒక పెద్దగ్రామం. ఇప్పుడు ఇక్కడ మండల కార్యాలయం వుంది. ఆత్మకూరు సోమశిల మార్గంలో, ఆత్మకూరు నుంచి 16 మైళ్ళ దూరంలోవున్న గ్రామమిది. ఇక్కడొక పెద్ద చెరువుంది. 3000 ఎకరాల ఆయకట్టుగల చెరువిది. ఈ చెరువును శ్రీకృష్ణ దేవరాయల సప్త సేనానులలో ఒకరు, ఉదయగిరి రాజ్యానికి కార్యకర్త అయిన శ్రీ రాయసంకొండ మరుసుంగారు శాలివాహన శకం 1442 జ్యేష్ఠ పౌర్ణమి గురువారం నాడు (31-5-1520) నిర్మించినట్లు చెరువు కట్టమీద వున్న శాసనంలో వ్రాసివుంది. (నె. జి. 6)

మన నెల్లూరు చోళులు మనుమసిద్ధాదులు 1250 వరకు తంజావూరు చోళులకు తరువాత ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పాలించిన కాకతీయులకు సామంతులుగావుండిరి. క్రీ. శ. 1323న ఓరుగల్లును మహమ్మద్ తుగ్లక్ జయించాడు. క్రీ. శ. 1335 సంవత్సర ప్రాంతంలో దక్షిణ హిందూదేశంలో తురుష్కుల వారినుండి వైదికధర్మాలను రక్షించడంకోసం ప్రయత్నాలు జరిగాయి. కాకతీయ రాజ్యభాగంనుండి వెలమ రాజాన్ని, కృష్ణా గోదావరి ప్రాంతం నుంచిరెడ్డి రాజ్యాన్ని (క్రీ. శ. 1320) ఓరుగల్లు ప్రాంతంలో ప్రోలయ, కాపనాయకులు పరిపాలిస్తుండేవారు. అయితే వీరం


—కొరవ 13వ పేజీలో




28-2-86 తేది కృష్ణ (ఏ. పి.) లో
విడుదలకానున్న చిత్రం

ఇది మన గోపాల్ రెడ్డి చిత్రం
మనందరికి నచ్చే చిత్రం

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్



# ముద్దుల క్రిష్ణయ్య

కె. గోపాల్ రెడ్డి B.Sc (AG) * కోడి రామకృష్ణ

# జయభారత్ హాస్పిటల్

నెల్లూరు-3.

ఫోన్ నం. 4604

## అంబులెన్స్ కమ్ మొబైల్ మెడికల్ యూనిట్

## సేవాపథంలో ప్రజాబాహుళ్యానికి అంకితం

ఈ అంబులెన్స్ సేవలు నెల్లూరుజిల్లాలోని ఏగ్రామంవారికైనా, ఏ ఆస్పత్రికైనా, ఏ డాక్టరుకైనా ఏ పేషెంటుకైనా, నెల్లూరుకు గాని, మద్రాసుకుగాని, మరేపట్టణానికిగాని, తిరిగి ఏ గ్రామం నికైనా కనీసపు ఛార్జీలతో అందుబాటులో వుంటాయి.

### ప్రారంభోత్సవ కార్యక్రమము

రథసప్తమి పర్వదినాన

## 16-2-1986 ఆదివారం 9 గంటలకు

ముఖ్య అతిథి: సి. కె. శుభప్రదమ్మగారు (కస్తూరిదేవి విద్యాలయం కరెస్పాండెంట్)

అధ్యక్షులు : గోరంట్ల రాధాకృష్ణగారు (నెల్లూరు నగర జెసీస్ అధ్యక్షులు)

ప్రారంభకులు: సామంతుల గోపాలరెడ్డిగారు (ప్రముఖ కాంట్రాక్టరు)

ఈ సందర్భంలో కుటుంబ ఆరోగ్యపథకం, శ్రామిక ఆరోగ్యపథకంకూడా ప్రారంభమవుతున్నాయి.

### ప్రస్తుతం మన 'జయభారత్'లో

* 30 పడకలు (రెండు స్పెషల్ రూములతో)
* పెద్ద, చిన్న ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో
* ఇన్‌పేషెంటుకు నర్సింగుతోసహా రోజుకు రూ 5 లు.
* ప్రసూతి సౌకర్యం తక్కువ ఖర్చుతో
* అన్నిహంగులుగల ఆపరేషన్ థియేటర్
* కన్సల్టేషన్‌ఫీజు రూ 2 లు (నెలరోజులకు)
* క్లినికల్ లేబొరేటరీ (తక్కువ ఛార్జీలతో)

మాస్టర్‌ప్లాన్ (బృహత్పథకం):- నూతన భవన నిర్మాణం జరుగుతోంది. భూరి విరాళాలనిచ్చి తోడ్పడవలసినదిగా దాతలకు మా విజ్ఞప్తి.

### సింహపురి వైద్యసేవాసమితి (ట్రస్ట్):

మారంరెడ్డి రామరాఘవరెడ్డి, మద్రాసు - అధ్యక్షులు
డా. వై. జె. ప్రభాకరరెడ్డి, గూడూరు - ఉపాధ్యక్షులు
పొన్నలూరు సీతారామరెడ్డి, నెల్లూరు - ప్రధానకార్యదర్శి
బొమ్మిశెట్టి వీరరాఘవులు, ,, - కోశాధికారి
యరగుడిపాటి నరసయ్య, ,, - సభ్యులు
డా. టి. వి. కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం - సభ్యులు
ఎమ్. వి. కృష్ణయ్య, నెల్లూరు - సభ్యులు

### మార్గదర్శకమండలి:

జె. వి. రెడ్డి, నెల్లూరు
కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ,,
డా. సి. పి. శాస్త్రి, నెల్లూరు ,,
డా. కె. బి. చలపతిరావు ,,
డా. జె.ఎన్. రామచంద్రమూర్తి ,,
రేబాల శివకుమారరెడ్డి, నార్త్ మోపూరు
కోట సుబ్రహ్మణ్యం, నెల్లూరు
యెద్లపల్లి గోవిందుశెట్టి, ,,

వివరాలకు ఫోన్ నం. 4604 లో సంప్రదించండి.

మాంసాహార ప్రియులకు మహోత్సవం!

# 'నీలిమ' తృతీయ వార్షికోత్సవం

ఊరించే రుచుల పిలుపు
విజయానికి కొత్త మలుపు!
నీలిమపై అత్యంతభిమానం
నాడు-నేడూ నిరుపమానం!



కారణం స్టాండర్డు
ప్రజలిచ్చిన అవార్డు!

ఈ విజయం భోక్తలది
తయారుచేయు వ్యక్తులది!

నిర్వహణే మాది
అసలా సలు నిజమ్మిది!
ఈ శుభసందర్భంలో
ఈ విజయోత్సాహంలో...

అందుకోండి వందనాలు
"నీలిమ" హరిచందనాలు!

N

## నీలిమ రెస్టారెంట్ A.C.

మాంసాహార శాకాహార భోజనశాల
ఏ.సి. విగ్రహం సమీపం, నెల్లూరు.

## తృతీయ వార్షికోత్సవం

## 19-2-86

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి. జమీన్ రైతు ప్రెస్. 17/170. అప్పరాజువారి వీధి. నెల్లూరు–524001